నేడు జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

కాప్రా, డిసెంబర్ 8: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం గండిమైసమ్మ వద్ద ప్రారంభించేందుకు అక్కడ జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలందరూ ఏఎస్రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రావాలని, అక్కడ నుంచి అందరూ గండిమైసమ్మ ప్రాంతానికి వెళ్లాల్సి ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు ప్రకటనలో కోరారు.

నేడు యానిమల్స్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

ఘట్‌కేసర్,డిసెంబర్8:పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని సురేందర్‌రెడ్డినగర్‌లో నిర్మించిన యానిమల్స్ బర్ కంట్రోల్ సెంటర్‌ను సోమవారం ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ బి.కొండల్‌రెడ్డి తెలిపారు.ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలలు బంద్

జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి

ఘటకేసర్ రూరల్, డిసెంబర్ 8:ఘట్‌కేసర్ పట్టణంలోని బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటిస్తున్నట్లు తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోఆదివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో బ్రిడ్జి అసంపూర్తి కారణంగా విద్యార్థులు, మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు గాను చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా సోమవారం ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటిస్తున్నట్లు చెప్పారు.

కీసరగుట్టలో మృత్యుంజయ హోమం

కీసర, డిసెంబర్ 8: దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశానుసారం కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు.అదేవిధంగా కీసరగుట్టలో స్వామివారికి సోమవారం గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించనున్నారు.



ఆలయంలో నిర్వహిస్తున్న మృత్యుంజయ హోమం

కల్యాణలక్ష్మి సరే.. తులం బంగారం ఏదీ?



ఘట్‌కేసర్‌లో ఆదివారం జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను వేదికపై నుంచే ప్రశ్నిస్తున్న దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో దమ్మాయిగూడ చైర్‌పర్సన్ నిలదీత
- అవాక్కైన ప్రజాప్రతినిధులు

ఘట్‌కేసర్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్,డిసెంబర్ 8: మేడ్చల్ నియోజకవర్గంలో ఆదివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. ఘట్‌కేసర్ పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులను నిలదీసింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కల్యాణలక్ష్మితో పాటు తులంబంగారం కూడా ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చిందని, సంవత్సరం అయినా తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని ఆమె ప్రశ్నించింది. ఎన్నికల ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని నారాయణ గార్డెన్‌లో ఘట్‌కేసర్ ఉమ్మడి మండలం, పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్లు, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీలతో పాటు కీసర ఉమ్మడి మండలం నాగారం, ద మ్మాయిగూడ మున్సిపాలిటీలకు చెందిన 407 మంది లబ్ధిదారులకు రూ.4కోట్ల 7లక్షల 47వేలు విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి అందజేశారు.

చెక్కుల పంపిణీలో కరెంట్ కట్

ఘట్‌కేసర్ పట్టణంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తుండగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేసేది లేక చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెప్ప పాటులో కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోలేదని, ప్రస్తుతం ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గుసగులాడుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావ ని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, పీర్జాదిగూడ మేయర్ అమర్‌సింగ్, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్, నాయకులు మహేష్‌గౌడ్, ముత్యాలు యాదవ్, రాజేష్, డిప్యూటీ మేయ ర్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో...

మేడ్చల్, డిసెంబరు 8: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఓం శ్రీసాయి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే మల్లారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతపల్లి, కాప్రా మండలాలకు చెందిన 177 మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కునుఅందజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, కాంగ్రెస్ నేత జంగయ్య యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈసీఐఎల్‌లో పరుగుల పండుగ

ఈసీఐఎల్‌లో వేకువజాము నుంచే పరుగుల పోటీని ప్రారంభిస్తున్న దృశ్యం

కాప్రా, డిసెంబర్ 8: కాప్రాసర్కిల్ ఈసీఐఎల్ పారిశ్రామికవాడలో ఆదివారం ఉదయం మారథాన్ పరుగుల పండుగ 'ఈసీఐఎల్ రన్నర్స్– రన్ జాతర 2024' నిర్వహించారు. 5కి.మీ, 10 కి.మీ, 20.కి.మీ. విభాగాల్లో రన్నింగ్ పోటీలు నిర్వహించారు. జాతీయ క్రీడాకారులతో పాటు స్థానిక క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఆదివారం వేకువజామున ఈసీఐఎల్ పారిశ్రామికవాడలో పరుగు పోటీల్లో పాల్గొనే క్రీడాకారులతో సందడి నెలకొంది. పరుగు పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ టీషర్ట్‌లు, విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈసీఐఎల్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవనం నుంచి పోటీలు ప్రారంభమయ్యాయి. వందలాదిమంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలో జరిగిన అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

శామీర్‌పేట: మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన కట్ట గోపాల్ స్వామి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో చేపట్టిన 18వ మహాపడి పూజలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాధారణ స్వాములు,భక్తులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కీసర: మండల పరిధిలోని చీర్యాల్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నేత ఆ గ్రామ మాజీ సర్పంచ్ పూలగూర్ల లావణ్య భర్త శ్రీనివాస్ 18వ మహాపడిపూజ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కొడగండ్ల శ్రీరామ్‌శర్మ గురుస్వామి వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమం లో అయ్యప్పగురుస్వాములు పాల్గొన్నారు.

రామంతాపూర్: రామంతాపూర్ డివిజన్‌లో మహాపడిపూజ ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం,భజన,అన్నదానంనిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు అయ్యప్పపడి పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.40 రోజులు దీక్షలు కొనసాగించిన అయ్యప్పస్వాములు శబరిమలై బయలుదేరారు. గురుస్వాములు తవిడబోయిన గిరిబాబు, పబ్బోజు భిక్షపతి చారి,ఎడ్ల శంకరయ్య,పబ్బోజు నవీన్‌చారి, ఉదయ్‌ప్రవీణ్ పూజలు నిర్వహించి ఆదివారం శబరిమలై బయలుదేరారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

రామంతాపూర్,డిసెంబర్ 8: ఉప్పల్ మినీ శిల్పారామంలోఆదివారం జరిగిన చిన్నారుల కూచిపూడి భరతనాట్యం ఆహూతులను ఎంతో ఆకట్టుకుంది.చిన్నారుల గాత్ర కచేరిచే పలు కీర్తనలు అలరించాయి. ఈకార్యక్రమంలో నృత్యభూషన్ డాక్టర్ అంజు బాబు,శ్రీనివాస్,సీనియాక్టర్ చంద్రశేఖర్,పలువురు కళాకారులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాదిగ సంక్షేమ సంఘం ప్రతినిధులు

అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల ప్రతిష్ఠ పనులు ప్రారంభం

చర్లపల్లి, డిసెంబర్ 8: చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో ఆదివారం చర్లపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాల ప్రతిష్ఠ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు జనార్దన్, యాదగిరి, నర్సింగ్ రావు, గిరిబాబు, రమేశ్, కుమార్, నగేశ్, సురేశ్, పి.శ్రీనివాస్, భరత్‌రాజు, నందశోర్, గణేశ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచు దుప్పటిలో కీసర ఆలయం

అసలే చలికాలం ఆపై మంచు కురుస్తుండడంతో జిల్లాలో ప్రసిద్ధ ఆలయమైన కీసరగుట్ట భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంపై ఆదివారం ఇలా మంచు దుప్పటి పరిచినట్లుగా కనిపించింది. సెలవుదినం కావడంతో భక్తులు భారీగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

బధిరుల కళాశాలలో వికలాంగుల వారోత్సవాలు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 8: నేరేడ్‌మెట్ శ్రీకాలనీలోని హెలెన్ కెల్లర్స్ బధిరుల కళాశాలలో ఆదివారం ప్రపంచ వికలాంగుల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా బధిరులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 80మంది బధిర విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ఈఎన్ మైండ్ ట్రీ ప్రతినిధి జయరాని దివాకర్, ప్రత్యేక అతిథులుగా జాతీయ మానసిక వికలాంగుల సంస్థ ప్రతినిధి గణేష్ ,డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన బధిర విద్యార్థినీవిద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం హెలెన్ కెల్లర్ పాఠశాల చైర్మన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ బదిర విద్యార్థులకు ఆలోచన శక్తిని విజ్ఞానాన్ని పెంపొం దించేందుకే ఈ క్విజ్ పోటీలు నిర్వహించామని అన్నారు. ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



బధిరుల క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న ప్రతినిధులు

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

శామీర్‌పేట, డిసెంబర్ 8: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని పొన్నాల్ గ్రామంలోని సాయిమెయిన్ ఫవర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వ్యవసాయ పొలంలో ఓ గుర్తు తెలియని మగ వ్యక్తి 40 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వ్యక్తి మృతదేహం లభ్యమైంది. వ్యక్తి ఒంటిపై మెరూన్ రంగు షర్ట్, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించినట్లు వివరించారు.

మత్స్యకారుల నేడు చలో అసెంబ్లీ

దుండిగల్, డిసెంబర్ 8 : కాంగ్రెస్ పాలనతో మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాలపై మత్స్యకారులు పోరాటాలకు సిద్ధమైనట్లు మేడ్చల్ డీఎఫ్‌సీఎస్ చైర్మన్ మన్నె రాజుముదిరాజ్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలోని 32 జిల్లాలకు సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కేవలం 50 శాతం మాత్రమే చేప పిల్లల పంపిణీ చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో హామీ మేరకు ముదిరాజ్‌లను బీసీ–ఏలోకి మార్చేలా అసెంబ్లీలో బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లాలోని మత్స్యకారులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తున్నట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

The General public are hereby informed that my client Mr.Ranga Satish Goud, S/o. Vittal Goud, aged 46 years, R/o, H.No. 2-3-32, Vijayapuri Colony, Uppal, Hyderabad, had entered into an Agreement of Sale to purchase the Open Plot No.64, North Part in Sy.No. 667 & 670 admeasuring 100 square yards, situated at Vijayapuri Colony, Bestha Sangam, Uppal Kalan, Uppal Mandal, Medchal-Malkajgiri District, from Mr. Rachala Venkata Ramana S/o. R.Ramakrishna, aged 46 years, R/o. H.No. 5-358, S.R.Naik Nagar, IDA Jeedimetla, Quthbullapur, Medchal-Malkajgiri District, for a valid sale consideration. If anybody having any claims or objections for the above said sale transaction in respect of the above said Plot they shall meet the undersigned within seven (7) days from the date of publication of this notice along with the relevant documents or else take notice that my client will proceed with the above said sale transaction with the above said persons and which become final and no claims or objections will be entertained after the above said stipulated period.

Hyderabad,
Dt. 09-12-2024.
Sd/- **D. BALA MALLESH**
Advocate
18-36, Zahid Nagar, Opp. Survey of India, Uppal, Hyderabad-500 039.
Mobile: 9848162618

ఘట్‌కేసర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఘట్‌కేసర్ జేఏసీ నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 8: ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేందుకు గాను నిధులు మంజూరు చేయాలని పట్టణ జేఏసీ సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌లను కలిసి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సార శ్రీనివాస్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, సభ్యులు సిరాజ్, కమలాకర్, ప్రమోద్ గుప్తా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి, డిసెంబర్ 8: అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవారిని సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో భక్తులు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, స్వామి, శ్రీకాంత్, విజయ సారథి, రఘుపంతులు, వంశీపంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, రాజు, శివరామకృష్ణ, వెంకటరామి రెడ్డి, సురేందర్ రెడ్డి, రామందర్ రావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో ఊరేగిస్తున్న భక్తులు

జేఎన్‌టీయూహెచ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కమిటీ రద్దు

నూతనంగా ఎన్నికైన యూనివర్సిటీ జేఏసీ కమిటీ సభ్యులతో బొట్ల భిక్షపతి, తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 8 : జేఎన్‌టీయూహెచ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కమిటీని రద్దు చేసినట్లు జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతి తెలిపారు. ఆదివారం జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సమావేశంలో జేఏసీ నేతలు సమావేశమై... మేజారిటీ సభ్యుల అమోదం మేరకు ప్రస్తుతం కొనసాగుతున్న జేఏసీ రాష్ట్ర కమిటీని రద్దు చేస్తున్నట్లు తీర్మానించారు. నూతన రాష్ట్ర కమిటీ, వర్సిటీ అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఆ బాధ్యతలను జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతికి అప్పగించారు.

వర్సిటీ స్థాయి నూతన జేఏసీ

అనంతరం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ స్థాయి నూతన జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. వర్సిటీ జేఏసీ ప్రెసిడెంట్‌గా ఆదిమల్ల పవన్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అభిరామ్, తేజ, తదితర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం జేఏసీ చైర్మన్ భిక్షపతి మాట్లాడుతూ.. నూతన కమిటీలను ఏర్పాటు చేసే వరకు.. వర్సిటీ జేఏసీ కమిటీ పేరును, హోదాను వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు బల్గర్ సందీప్, అంబటి తేజ, దాస్యం విక్రాంత్ ఉన్నారు.

మందకృష్ణ నాయకత్వంలోనే వర్గీకరణ సాధిస్తాం..

మందకృష్ణ మాదిగను కలిసిన మేకల నాగేశ్ మాదిగ

దుండిగల్,డిసెంబర్ 8 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నాయకత్వంలోనే ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు, ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు మేకల నాగేశ్ మాదిగ అన్నారు. ఆదివారం ఆయన పలువురు నాయ కులతో వెళ్లి మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేకల నాగేశ్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణను కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, నిజమైన అంబేద్కర్ వాదులైతే అయా ఉపకులాలల్లో ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి, వర్గీకరణ ఫలాలను జనాభా ధామాషా ప్రకారంగా పంచుకోవడానికి ముందుకురావాలన్నారు. మందకృష్ణ మా దిగ గత 30 ఏండ్లుగా న్యాయ పోరాటం చేసి సాధించిన వర్గీకరణను కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మాల సోదరులు ఇకనైనా స్వార్థాన్ని వీడి అన్నదమ్ములా కలిసి వర్గీకరణ ఫలాలను పంచుకునేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చంద్రయ్యమాదిగ, బురికి రాములు మాదిగ, అబ్రహంమాదిగ తదితరులున్నారు.

మహనీయుల భవన నిర్మాణానికి కృషి



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్,బాబూజగ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దళిత సంఘాల ఐక్యవేదికచైర్మన్ మేకల నగేశ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులతో చర్చించి, భవన నిర్మాణం చేప ట్టేలా తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మె ల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జలడం చంద్రయ్య, బురికి రాములు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో ఘనంగా గీతా జయంతి

గీతాజయంతి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు

దుండిగల్,డిసెంబర్ 8 : భగవద్గీత ఈ భూమిపై అవతరించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రగతినగర్‌లో పట్టాభిరామాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గీతా జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భగవద్గీత, కృష్ణపూజ, భగవద్గీత శ్లోకాల సామూహిక పారాయణంతో పాటు చిన్నారులకు క్విజ్, రంగులు పూరించే పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. భగవద్గీతా శ్లోకాలను కంఠస్థం చేసిన వారిని సత్కరించారు. అంతకుముందు శ్రీకృష్ణుడి ప్రతిమ భగవద్గీత గ్రంథాలను పల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు.